మానవ నాడీ వ్యవస్థ

1. నాడీ కణంలో కణదేహం, _____, ఏక్జాన్ ఉంటాయి.
2. నాడీ కణదేహంలో_____అనే కణికలుంటాయి.
3. నాడీ కణంలో _____ సమాచారాన్ని గ్రహించి కణదేహానికి పంపించే నిర్మాణాలను _____ అంటారు.
4. నాడీ మండలం, శరీరం లోపల వెలుపల జరిగే మార్పులను _____ ద్వారా గ్రహిస్తుంది.
5. మెదడు _____, _____ఈ మూడూ నాడీ వ్యవస్థలో భాగాలు.
6. నాడీ కణాలకు _____ కణాలు పోషక పదార్థాన్ని అందజేస్తాయి.
7. నాడీ కణంలో కణదేహం నుంచి వార్తలను తీసుకెళ్లే భాగాన్ని _____ అంటారు.
8. సైనాప్సిస్ వద్ద _____ త్వచాలు, నిర్వాహక అంగాల కణత్వచాలు ఒకదానితో ఒకటి సంబంధం పెట్టుకుంటాయి.
9. ఒక క్రమంలో మైలిన్ తొడుగులో ఉండే భాగాలను _____ అంటారు.
10. చాలక నాడులు, మెదడు, _____ నుంచి వార్తలను కండరాలకు తీసుకుపోతాయి.
11. జ్ఞానాంగాల నుంచి ప్రచోదనాలు_____నకు లేక వెన్నుపాముకు_____నాడుల ద్వారా చేరతాయి.
12. నాలుక నుంచి ప్రచోదనాలు వెన్నుపాముకు _____నాడి ద్వారా చేరతాయి.
13. మిశ్రమనాడిలో_____పోగులు, _____ పోగులు రెండు ఉంటాయి.
14. పోలియో వంటి వ్యాధుల్లో వైరస్‌తో నశించేవి _____ కణాలు.
15. వార్తలను గ్రహించి, వాటిని సంశ్లేషించి, సమన్వయ పరచే ముఖ్య కేంద్రం _____.
16. శరీరంలో టెలిఫోన్ వైర్లలా పనిచేసే నిర్మాణాలు _____.
17. నాడీకణంలోని _____ భాగాన్ని సామాన్యంగా నాడీపోగు అంటారు.
18. శాఖలతో కూడి వృక్ష ఆకారంలో అమరి ఉన్న నాడీ కణ భాగాలు _____.
19. మెదడు లేక వెన్నుపాము నుంచి నిర్వాహక అంగాలకు సమాచారాన్ని అందజేసే నాడులు _____.
20. శరీరంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ లేక రిలే కేంద్రంగా పనిచేసేది _____.
21. కొన్ని ఎక్సానులు నిర్వాహక అంగాలైన కండరాలు, గ్రంథులు, కణాలతో సంబంధం పెట్టుకుంటాయి. ఈ భాగాన్ని _____ అంటారు.
22. కొన్ని నాడీ కణాల్లో ఎక్సానులకున్న తొడుగులను _____ అంటారు.
23. నాడీ కణం ఉద్దీపనాలకు గురైనప్పుడు సుమారు _____ వోల్టులు లేక _____ మిల్లీ వోల్టుల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.

24. తంతు కణజాలపు తొడుగుతో కప్పివున్న అనేక ఎక్సాన్‌లను_____అంటారు.

25. నాడీ కణదేహానికి మరో పేరు _____, _____.

జవాబులు

1. డెండ్రైటులు; 2. నిస్సల్ కణికలు; 3. ఇతర నాడీ కణాల నుంచి, డెండ్రైటులు; 4. గ్రాహకములు; 5. కశేరునాడీదండం, నాడులు; 6. గ్లీయల్; 7. ఎక్సాన్; 8. నాడీ అంత్యాల; 9. రణవీర్ కణుపులు; 10. వెన్నుపాము; 11. మెదడు, జ్ఞాన/అభివాహి; 12. జ్ఞాన; 13. జ్ఞాననాడి, చాలక నాడి; 14. చాలక నాడులు; 15. మెదడు; 16. నాడులు; 17. ఎక్సాన్; 18. డెండ్రైటులు; 19. చాలకనాడులు; 20. వెన్నుపాము; 21. సైనాప్స్; 22. మైలిన్ తొడుగు; 23. 0.055, 55; 24. నాడి.25. సైటాన్, పెరికార్యా